ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 10 -12-2024

జనరల్


1

## గ్రూప్-2 అభ్యర్థులకు బిగ్ అలర్ట్..

### హాల్ టికెట్లు విడుదల చేసిన టీజీపీఎస్సీ


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** తెలంగాణాలో గ్రూప్-2 పోస్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 15,16వ తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు సోమవారం విడుదలయ్యాయి. గ్రూప్-2 హాల్ టికెట్లు సోమవారం నుంచి 15వ తేదీ మార్నింగ్ 9 గంటల వరకు టీజీపీఎస్సీ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంటాయి. అప్లై చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in/లో టీజీపీఎస్సీ ఐడీ, డేట్ ఆఫ్ బర్త్ డీటెయిల్స్ ఎంటర్ చేసి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కాగా.. గ్రూప్-2 ఎగ్జామ్స్ మొత్తం నాలుగు పేపర్లలో నిర్వహించనున్నారు. పేపర్-1 డిసెంబర్ 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, పేపర్-2 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహించనున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై రేవంత్ సర్కార్ జీవో..



2లో

చిల్లర డబ్బుతో ఖరీదైన ఐఫోన్ కొన్న బిచ్చగాడు..ఆ సీన్ చూస్తే షాకే...



3లో

ఆ పని చేయలేదని.... ఓ వ్యక్తి ప్రైవేట్ పార్ట్ కోసి పారేసింది.....!




3లో

మోడీ- అదానీలను ఇంటర్వ్యూ చేసిన రాహుల్..!



3లో

# చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు..



◆ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. సీఎంతో పాటు మంత్రులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు.

డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. ఈరోజు తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టమని, తెలంగాణ వారికి ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని అన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందని, మా పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నారు.

**ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ప్రతిష్ట ఉత్సవం:**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని తాము ఏమీ మార్చలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనేక పార్టీలు అనేక ప్రతిరూపాలతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించాయన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు అధికారికంగా విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ప్రతిష్ట ఉత్సవం చేసుకుందామంటూ ప్రజలకు తెలిపారు. సెక్రటేరియట్‌లో

మిగతా 2లో

## రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి..

### - కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్



**ఇయ్యాల్టి న్యూస్, మేడ్చల్, డిసెంబర్ 9:** తెలంగాణ సాధకుడిగా కేసీఆర్,ద్రోహిగా రేవంత్ రెడ్డి చరిత్ర లో మిగిలిపోనున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. దుండిగల్ లో సోమవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు , ఎం ఎల్ సి శంభ పూర్ అధ్యక్షతన జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ .. 15 ఏండ్ల క్రితం తెలంగాణ కోసం ఉక్కు సంకల్పం తో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ దీక్షకు దిగారని చెప్పారు. దీక్ష సఫలమైన ఈ రోజును విజయ్ దివస్‌గాజరుపుకుంటున్నామని చెప్పారు. తెలంగాణ సాధకుడిగా కేసీఆర్ పేరు చిరస్థాయిలో నిలిచి పోతుందన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహిగా మిగిలిపోవడం ఖాయం అని పేర్కొన్నారు. ఇవాళ తెలంగాణ అస్తిత్వం పై దాడి జరుగుతున్నదన్నారు. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదని, కాంగ్రెస్ తల్లి విగ్రహం అని పేర్కొన్నారు.కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఉద్యమ కడలి మధనంలో తెలంగాణ తల్లి ఉద్భవించిందని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో భారత మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని కాళోజీ నారాయణ రావు పొగిడారని చెప్పారు. దేవత రూపంలో ఉన్న తల్లిని చిన్నగా చూపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పుట్టిన గడ్డను మాతృమూర్తిగా చూసుకునే సంస్కృతి తెలంగాణదన్నారు.



## తెలంగాణ శాసన సభ సమావేశాలు వాయిదా..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** సోమవారం ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడ్డాయి. సమావేశాలను ఈ నెల 16కు వాయిదా వేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

తెలంగాణ అసెంబ్లీ, మండలి శీతాకాలం సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగా.. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహ నమూనా అంశంపై సభలో వివరణ ఇచ్చారు. దీనిపై సభలో సభ్యుల మధ్య కాసేపు చర్చ జరిగింది. విగ్రహ నమూనా పై సభ్యులు సలహాలు, సూచనలు ఇచ్చారు. తర్వాత ప్రతీ ఏడాది తెలంగాణ తల్లి ఆవతరణ దినోత్సవ వేడుకలు అధికారికంగా జరిపించాలని సభా వేదికగా నిర్ణయించారు. అనంతరం శాసన సభను ఈ నెల 16 కు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

## అసెంబ్లీ గేట్టు వద్ద టీషర్ట్ రచ్చ.. బీఆర్ఎస్ నేతలు అరెస్ట్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** అసెంబ్లీ గేటు వద్ద సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. టీ షర్ట్స్ ధరించడంతో అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వాగ్వాదం చోటుచేసుకుంది. అలర్ట్ అయిన పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అదుపులో తీసుకున్నారు. టీ షర్ట్స్ ధరించి రావద్దంటూ అడ్డుకున్నారు. ఎందుకు రాకూడదంటూ బీఆర్ఎస్ నేతలు వాదించారు. దీంతో అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఉదయం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్ పార్కు దగ్గర నివాళులు అర్పించిన అనంతరం అక్కడ నుంచి అసెంబ్లీ సమావేశాలకు బయలు దేరారు. ఆదాని, రేవంత్ భాయి భాయి అంటూ టీ షర్టులతో గన్ పార్క్ నుంచి

మిగతా 2లో

## మళ్లీ ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి.. ఎందుకంటే..?



2లో

## ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టనున్న కేంద్రం..!



2లో

## ఇది టెక్, డేటా నడిపించే శతాబ్దం.. అభివృద్ధి ప్రతి రంగంలో కనిపిస్తోంది..: ప్రధాని మోదీ



**ఇయ్యాల్టి న్యూస్, రాజస్థాన్, డిసెంబర్ 9:** ది రైజింగ్ రాజస్థాన్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ 2024లో సోమవారం ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పెట్టుబడిదారుడు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం నేటి నుంచి 11వ తేదీ వరకు కొనసాగనుంది. భారత్ చేసిన అభివృద్ధి ప్రతి రంగంలోనూ కనబడుతుందని చెప్పుకొచ్చారు. కాగా, గత 10 ఏళ్లలో భారత్ 10 అతి పెద్ద ఆర్థికవ్యవస్థల నుంచి 5వ స్థానానికి చేరిందన్నారు. గత 15 ఏళ్లుగా ఆర్థికవ్యవస్థ మారడంతో ఎగుమతులు పెరిగాయని ప్రధాని

మిగతా 2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 10 -12-2024



# నోట్లో బట్టలు కుక్కి.. పెట్రోల్ పోసి తగలబెట్టిన ప్రేమోన్మాది..




**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 9:** నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నగర్ లో ప్రేమోన్మాది చేతిలో హతమైన లహరి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఈ సంఘటన స్థలాన్ని క్లూస్ టీం క్షుణ్ణంగా పరిశీలించింది. లహరి మృతికి సంబంధించి పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. తెల్లవారు జామున 3 గంటలకు చదువుకోవాలని పక్క రూంలోకి వెళ్లిందని మృతురాలి అమ్మమ్మ తెలిపింది. గతంలో కూడా చెల్లెలు అని చెప్పి రాఘవేందర్ ఇంటికి వచ్చేవాడని లహరి అమ్మమ్మ చెప్పుకొచ్చింది. కాగా, మరోసారి ఇటువైపు రావొద్దని తాము మందలించాం.. ఈ మధ్య కాలంలో రాకుండా మానేశాడని మృతురాలి అమ్మమ్మ పోలీసులకు తెలిపింది. అయితే, తెల్లవారుజామున రూము నుంచి గట్టి శబ్దాలు రావడంతో అమ్మాయి తాత వెళ్లి చూశాడని అప్పటికే అమ్మాయి కాలిపోయిందని లహరి అమ్మమ్మ వాపోయింది. తన మనవరాలి నోట్లో బట్టలు కుక్కి మరి పెట్రోల్ పోసి తగల పెట్టిన నిందితున్ని శిక్షించాలని డిమాండ్ చేసింది. అయితే, సంఘటన స్థలాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ అభిజిత్ సింగ్ రాణా పరిశీలించారు. సంఘటన గురించి జిల్లా ఎస్పీ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టనున్న కేంద్రం..!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 9:** ఒక దేశం, ఒకే ఎన్నికల బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లును ప్రవేశపెట్టేందుకు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటీకి పంపనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

దేశ వ్యాప్తంగా ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని మోదీ ప్రభుత్వం ఎప్పటి నుంచో ఆలోచిస్తోంది. దీనిపై ఎన్డీఏ-2 ప్రభుత్వంలోనే మాజీ రాష్ట్రపతి కోవింద్ నేతృత్వంలో కమిటీ వేసింది. దేశ వ్యాప్తంగా ఆయా పార్టీల అభిప్రాయాలను సేకరించి.. రిపోర్టును కేంద్రానికి అందించారు. దీనికి ఇటీవలే మోడీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు బిల్లు పంపగా ఆమె కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇక పార్లమెంట్ ఉభయసభల్లో చర్చించడమే మిగిలి ఉంది. ప్రస్తుతం శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి బిల్లును ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఇదిలా ఉంటే జమిలి బిల్లును ఆమోదించేందుకు బీజేపీకి అంత బలం లేదని కాంగ్రెస్ పేర్కొంది. కచ్చితంగా బిల్లు వీగిపోతుందని తెలిపింది. మరోవైపు జమిలి ఎన్నికలను బీఎస్పీ అధినేత్రి మాయావతి స్వాగతించారు. ఇండియా కూటమి పార్టీలు మాత్రం ఈ ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో బిల్లు ప్రవేశపెడితే.. ఏం జరుగుతుందో చూడాలి.

# గాంధీ భవన్‌లో ఘనంగా సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 9:** సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు ఆధ్వర్యంలో సోమవారం గాంధీ భవన్ లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమురి వెంకట్, సాట్ చైర్మన్ శివ సేనారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శిలు శంభుల శ్రీకాంత్ గౌడ్, అఫ్సర్ యూసుఫ్ జాయి, ఆది అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో ఘనంగా సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 9:** అంబర్‌పేట నియోజకవర్గం అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ లో చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పులి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని సోనియా జన్మదినోత్సవ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.


# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై రేవంత్ సర్కార్ జీవో..




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం తెలుగులో ఉత్తర్వులు జారీ చేశారు. బంగారు అంచు కలిగిన ఆకుపచ్చ చీరను ధరించి, ప్రశాంతమైన నడవడికతో సంప్రదాయ మహిళా మూర్తిగా ఉన్న ఈ విగ్రహం నేడు తెలంగాణ తల్లి విగ్రహంగా ఆమోదం పొందింది. ఇక నుంచి తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలను ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రం, జిల్లా, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని ప్రభుత్వం జీవో లో పేర్కొంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొంది.

తెలంగాణ తల్లి విగ్రహం మన జాతీయ గుర్తింపు, ఆత్మగౌరవానికి ప్రతీక అని, తెలంగాణ తల్లి బొమ్మను, రూపురేఖలను వక్రీకరించడం, మరో విధంగా చూపిం చడం నిషేధమని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి చిత్రాన్ని బహిరంగంగా లేదా సోషల్ మీడియాలో మాటలతో లేదా చర్యల ద్వారా అగౌరవపరచడం, నాశనం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానిం చడం లేదా కించపరచడం నేరమని జీవోలో పేర్కొంది.

# ఏడాదిలో ఏం చేయకపోయినా సంబురాలా.. కాంగ్రెస్ సర్కారుపై ఎమ్మెల్సీ కవిత ఫైర్




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలనోత్సవాలు జరుపుకోవడాన్ని ఆమె ఎద్దేవా చేశారు. ఏడాది కాలంగా ప్రజల కోసం ఏం చేయకపోయినా కాంగ్రెస్ పాలకులు సంబురాలు చేసుకోవడాన్ని తాను ప్రశంసిస్తున్నానని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇవ్వగలిగినన్ని హామీలు ఇచ్చిందని, వారి హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా మరే ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదని కవిత విమర్శించారు. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఆ బస్సుల సంఖ్యను సర్కారు పూర్తిగా తగ్గించిందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూనే మరోవైపు బస్సులు సరిపడా లేకుండా చేయడం ఒక రకంగా రాష్ట్ర మహిళలను అవమానించడమే అవుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఏం చేయకపోయినా సర్కారు సంబురాలు చేసుకుంటుండటం చాలా విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నేతలు సంబురాలు చేసుకోవడం కాదని, ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలతో కలిసి సంబురాలు చేసుకోవాలని ఆమె సూచించారు.

# సీఎంతో పాటు అందరం నెలలో ఒకరోజు హాస్టళ్లలో పర్యటిస్తాం : భట్టి విక్రమార్క

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** నెలలో ఒకరోజు వసతిగృహాలకు వెళ్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పాటు అందరం వెళ్తామని స్పష్టం చేశారు. ఈ నెల 15, 16వ తేదీల్లో అన్ని హాస్టల్స్ సందర్శిస్తామని అక్కడే భోజనం చేస్తామని వివరించారు. మొదటి రోజున సీఎం రేవంత్ రెడ్డి, తనతోపాటు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీనియర్ నాయకులు, అధికారులు అంతా ఉంటారని వివరించారు. సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సమయంలోనే గురుకుల హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం సరిగా ఉండటం లేదన్న వార్తలపై ఆయన స్పందించారు. ఇక నుంచి తాము నెలలో ఒకరోజు హాస్టళ్లకు వెళ్లి పరిశీలిస్తామన్నారు. విద్యార్థులతో కలిసి భోజన చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. హాస్టళ్లల్లో వసతులు మెరుగుపరుస్తామని, వసతులు మెరుగుకు రూ.



5 వేల కోట్లు ఖర్చుపెడతామని చెప్పారు. గత పదేళ్లలో డైట్ ఛార్జీలు పెంచలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రా

# అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేల ప్రొటోకాల్ రగడ.. మంత్రి శ్రీధర్ బాబు సీట్లో కూర్చున్న బీజేపీ ఎమ్మెల్యే

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** రాష్ట్రంలో గత కొంత కాలంగా ప్రోటోకాల్ వివాదం చెలరేగుతూనే ఉంది. అయితే ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకున్న బీజేపీ నేతలు.. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎవరూ ఊహించని రీతిలో లేవనెత్తారు. ముందుగా అసెంబ్లీ సమావేశాల్లో జనగణమన పాడుతున్న సమయంలో ఏకంగా అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సీట్లో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి వెళ్లి కూర్చున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ సీఎం, ప్రస్తుతం సీఎంలను ఓడగొట్టిన ఆయనను మాటి మాటికీ ప్రోటోకాల్ ఉల్లంఘన చేస్తూ కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఆయన ఇలా నిరసనకు దిగారు. నియోజకవర్గంలో జరుగుతున్న అధికారిక కార్యక్రమాలకు తనను ఉద్దేశపూర్వకంగానే దూరం పెడుతున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి అసెంబ్లీనే వేదికగా ఎంచుకున్నట్లు బీజేపీ స్పష్టం చేసింది. కాగా ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.



# చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు..

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలోఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రసంగించారు. నిధులు, నీళ్లు, నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలు కోరుకునేది స్వేచ్ఛ అని.. తెలంగాణ అంతా ఇప్పుడు భావస్వేచ్ఛ కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించామన్నారు.

మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పులపాలు చేసిందని.. రూ.7 లక్షల కోట్ల అప్పును బీఆర్ఎస్ ప్రభుత్వం మిగిల్చిందని డిప్యూటీ సీఎం అన్నారు.బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులకు మేము రూ.64 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామన్నారు.

**ట్యాంక్‌బండ్‌పై జన నీరాజనం.! విగ్రహ ఆవిష్కరణకు పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని మంత్రులు, అధికారుల సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అయితే, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దీంతో సచివాలయం, ట్యాంక్ బండ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. విగ్రహ ఆవిష్కరణ విజువల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని దూరం నుంచే ప్రజలు తమ ఫోన్‌లల్లో ఫోటోలు తీస్తూ ఖుష్ అవుతున్నారు. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మూడు రోజుల పాటు ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్‌లో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారంతో ఈ విజయోత్సవాలు ముగిశాయి.

# అసెంబ్లీ గేట్టు వద్ద టీషర్ట్ రచ్చ.. బీఆర్ఎస్ నేతలు అరెస్ట్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ గేటు వద్దకు చేరుకున్నారు. ఢిల్లీలో అదానితో కుస్తీ గల్లీలో దోస్తీ అంటూ నినాదాలు చేశారు. రేవంత్ రెడ్డికి ఎంత చెప్పినా వినడం లేదని, మాకు టీ షర్ట్స్ ఇచ్చి అసెంబ్లీలో నిరసన తెలియజేయమన్నారంటూ కేటీఆర్ చురకలంటించారు. తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది అంటూ నినాదాలు చేశారు. బతుకమ్మ తీసి చేయి గుర్తు పెట్టిందంటూ నినాదాలు చేశారు. అసెంబ్లీ గేటు వద్దకు బీఆర్ఎస్ నేతలు రాగానే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రికత్త వాతావరణం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేసి తెలంగాణ భవన్ కు తరలించారు.

# మళ్లీ ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి.. ఎందుకంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 9:** సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. రేపు 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు ఈ పర్యటన సాగనుంది. కాగా ఈ పర్యటనలో మొదటి రోజు తన వ్యక్తిగత పనుల నిమిత్తం జైపూర్ వెళ్లనున్న సీఎం.. అనంతరం రెండు రోజులపాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఏఐసీసీ పెద్దలను కలిసి రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. కాగా సీఎం ఢిల్లీ పర్యటనలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు ఉండనున్నారు. అలాగే కేంద్రమంత్రులతో సమావేశమయ్యి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులపై విన్నవించనున్నారు.

# ఇది టెక్, డేటా నడిపించే శతాబ్దం.. అభివృద్ధి ప్రతి రంగంలో కనిపిస్తోంది..: ప్రధాని మోదీ

నరేంద్ర మోదీ వెల్లడించారు. ఇక, దేశంలో ఎఫ్‌డీఐలు కూడా రెండింతలు పెరిగాయని నరేంద్ర మోడీ తెలిపారు. అలాగే, భారత్ లో ఇన్ఫ్రాపై వ్యయాలు రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.12 లక్షల కోట్లకు చేరాయన్నారు. వైవిధ్యభరితమైన భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడం చాలా మంచిదన్నారు. ఇంకా కొన్నేళ్ల పాటు మనం అత్యంత యువ దేశంగా ఉండబోతున్నామన్నారు. ప్రస్తుతం టెక్, డేటా నడిపించే శతాబ్ధం అని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఇంటర్నెట్ వినియోగం నాలుగు రెట్లకు పైగా పెరిగిందన్నారు. ఇక, డిజిటల్ చెల్లింపుల్లో భారత్ భారీగా పుంజుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 19 నుంచి శ్రీశైలం మల్లన్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.. ఏర్పాట్లను పరిశీలించిన ఈవో



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 9:** ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలకు శ్రీశైలం దేవస్థానం ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా ఏర్పాట్లపై ఈవో సంబంధిత అధికారులతో కలిసి కైలాసద్వారం, హఠకేశ్వరం, క్యూకాంప్లెక్స్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అటవీశాఖ సహకారంతో భీమునికొలను మెట్లమార్గం, కైలాస ద్వారం వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులు వీలైనంత చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. రహదారి గ్రావెల్ పనులు సైతం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కైలాసద్వారం వద్ద చలువపందిళ్లు, తాత్కాలిక షెడ్లు, మంచినీటి వసతి, తాత్కాలిక విద్యుద్దీకరణ తదితర ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలన్నారు.

# అంబులెన్స్‌కు డబ్బులు లేక .. పాపం..యువకుడి మృతదేహాన్ని ఎంత దారుణంగా తరలించారంటే...?.

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 9:** ఉత్తరాఖండ్ హల్ద్వానీ జిల్లాలో హృదయ విదారకమైన సంఘటన చోటు చేసుకుంది. హల్దుచౌడ్‌లోని ఫ్యాక్టరీలో పనిచేస్తున్న అభిషేక్ అనే 20ఏళ్ల యువకుడు విషం తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. రైలు పట్టాల వద్ద అతడి మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా, ఆ యువకుడి మృతదేహాన్ని తరలించేందుకు అంబులెన్స్ డ్రైవర్లు రూ.10 వేలకుపైగా డిమాండ్ చేశారు.అంబులెన్స్‌కు అంత డబ్బులు చెల్లించలేక ఒక కుటుంబం ఇబ్బందిపడింది. అంత డబ్బు ఇచ్చుకోలేనని ఆ మహిళ ప్రాధేయపడినప్పటికీ ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ఒక వాహనం టాప్‌పై యువకుడి మృతదేహాన్ని కట్టేసి గ్రామానికి తరలించారు. మరోవైపు ఈ విషయం తెలిసి ఉత్తరాఖండ్‌లో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించింది. దీంతో సీఎం పుష్కర్ సింగ్ ధామి ఈ సంఘటనపై స్పందించారు. సమగ్ర విచారణ జరిపి రిపోర్ట్ ఇవ్వాలని



ఆరోగ్యశాఖ కార్యదర్శిని కోరారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఆ పని చేయలేదని....ఓ వ్యక్తి ప్రైవేట్ పార్ట్ కోసి పారేసింది.....!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 9:** ఉత్తరప్రదేశ్‌లోని బందాలో దారుణం చోటు చేసుకుంది. మహిళ ఓ వ్యక్తి ప్రైవేట్ భాగాలను కట్ చేసిన ఘటన సంచలనం రేపింది. ఆ మహిళ పదునైన వస్తువుతో అతని ప్రైవేట్ భాగాలను కత్తిరించింది. ఆ వ్యక్తి తన ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి తనపై దాడికి యత్నించడంతో తాను ఈ దారుణానికి ఒడిగట్టానని మహిళ పేర్కొంది. ప్రస్తుతం ఆ వ్యక్తి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నాగర్ కొత్వాలి పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఘటన జరిగిన రోజు రాత్రి తనకు బాగాలేదని డాక్టర్ వద్దకు వెళ్తున్నానని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. పొరుగున ఉండే ఆ మహిళ అతడిని తన ఇంటికి పిలిచి ఓ గదిలోకి తీసుకెళ్లింది. ఆమె తనతో సెక్స్ చేయమని ఆ వ్యక్తిని కోరింది. దానికి ఆ వ్యక్తి నిరాకరించాడు. ఆ వ్యక్తి నిరాకరించడంతో కోపంతో మహిళ పదునైన ఆయుధం తీసుకుని అతని ప్రైవేట్ భాగాలను నరికేసింది. ఈ క్రమంలో.. ఆస్పత్రిలో చేరిన ఆ వ్యక్తి తన కష్టాలను చెప్పుకున్నాడు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాధిత వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఇంటి నుంచి బయటకు పరుగులు తీయగా.. తీవ్ర రక్తస్రావంతో పరిగెత్తుతున్న వ్యక్తిని అతని కుటుంబ సభ్యులు గమనించారు. వారు అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ వ్యక్తి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెబుతున్నారు. కానీ.. ఆ వ్యక్తికి రక్తస్రావం ఆగడం లేదు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

# సిరియా సంక్షోభంపై స్పందించిన భారత్.. ఏం చెప్పిందంటే..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్‌డెస్క్, డిసెంబర్ 9:** సిరియాలో ప్రస్తుతం రాజకీయ అనిశ్చితి కొనసాగుతుంది. తిరుగుబాటుదారులు రెచ్చిపోవడంతో అధ్యక్షుడు బషర్ అల్-అసద్ రష్యాకు పారిపోయాడు. దీంతో ఆయన సర్కార్ కూలిపోయి.. సిరియా పూర్తిగా రెబల్స్ నియంత్రణలోకి వెళ్లిపోయింది. ఈ పరిణామాలపై తాజాగా భారత విదేశాంగశాఖ రియాక్ట్ అయింది. ఆ దేశంలో మళ్లీ స్థిరత్వం రావాలని కోరుకుంది.ఇక, సిరియాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను తాము సునిశితంగా గమనిస్తున్నామని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఆ దేశ ఐక్యత, ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు అక్కడి అన్ని పార్టీలు సమష్టిగా కృషి చేయాలన్నారు. సిరియా ప్రజల అభీష్టం మేరకు శాంతిస్థాపన జరిగేలా సమ్మిళిత రాజకీయ ప్రక్రియ ఉండాలని చెప్పుకొచ్చింది. సిరియాలో ఉన్న భారతీయుల భద్రత కోసం డమాస్కస్‌లోని ఇండియన్ ఎంబసీ నిరంతరం పని చేస్తోందని భారత విదేశాంగ శాఖ తెలిపింది. కాగా, సిరియాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా.. అక్కడి ఇండియన్స్ భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, వారందరూ సురక్షితంగా ఉన్నట్లు భారత విదేశాంగ శాఖ ఆదివారం ప్రకటించింది. డమాస్కస్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని అన్ని వేళలా తెరిచే ఉంచినట్లు వెల్లడించింది.


# వారాన్ని నష్టాలతో ప్రారంభించిన స్టాక్ మార్కెట్లు



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని నష్టాలతో ప్రారంభించాయి. ముఖ్యంగా ఎఫ్ఎంసీజీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో మార్కెట్లు నష్టపోయాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 200 పాయింట్ల నష్టంతో 81,508కి పడిపోయింది. నిఫ్టీ 58 పాయింట్లు కోల్పోయి 24,619 వద్ద స్థిరపడింది.బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:ఎల్ అండ్ టీ (2.12%), టాటా స్టీల్ (1.05%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (0.97%), హెచ్డీఎఫ్సీ (0.72%), అదానీ పోర్ట్స్ (0.48%). టాప్ లూజర్స్:హిందుస్థాన్ యూనిలీవర్ (-3.37%), టాటా మోటార్స్ (-2.19%), యాక్సిస్ బ్యాంక్ (-1.91%), ఏషియన్ పెయింట్స్ (-1.80%), నెస్లే ఇండియా (-1.62%).

# చిల్లర డబ్బుతో ఖరీదైన ఐఫోన్ కొన్న బిచ్చగాడు.. ఆ సీన్ చూస్తే షాకే...

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 9:** ఐఫోన్ అనగానే మనందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది అది ధనికులు ఉపయోగించే ఫోన్ అని. ఎందుకంటే.. ఐఫోన్ అంటేనే అత్యంత ఖరీదైనది. అందుకే పేదవాడిని ఐ ఫోన్ ధర ఎంత అని అడిగితే, లక్షల్లో ఖరీదు చేస్తుందని చెబుతారు. ఈ ఫోన్ కొనాలంటే మాలాంటి వాళ్లు కిడ్నీలు అమ్ముకోవాల్సిందే అంటారు. కానీ, ఈ నమ్మకాలన్నింటినీ తారుమారు చేస్తూ ఓ బిచ్చగాడు చిల్లర డబ్బులతో ఖరీదైన ఐ ఫోన్‌ను కొనుగోలు చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇంటర్‌నెట్‌లో వైరల్‌గా మారింది. ప్రస్తుతం ఐఫోన్ ట్రెండ్ జోరుగా సాగుతోంది. ఎవరి చేతిలో చూసిన ఐఫోన్ మెరుస్తూ కనిపిస్తుంది. అయితే ఇప్పుడు ఇదంతా ఎందుకు చెప్తున్నారు? అని మీరు అడగవచ్చు. దానికి కారణం ఏమిటంటే, ఐఫోన్ 15, ఐఫోన్ 15 ప్రో మాక్స్ ఇండియన్ మార్కెట్లో లాంచ్ చేయబడ్డాయి. ఈ ఫోన్‌ను కొనుగోలు చేసేందుకు షోరూమ్‌ల వద్ద జనం బారులు తీరుతున్నారు. ఖరీదైన ఐఫోన్ కొనేందుకు ఓ బిచ్చగాడు కూడా స్టోర్‌కి వచ్చాడు.. చిల్లర నాణేలన్నీ సేకరించి యాపిల్ స్టోర్ కు వచ్చి మొబైల్ ఫోన్ కొన్నాడు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒళ్లంగా పూర్తిగా మురిగా ఉండి, చిరిగిపోయిన బనియెన్, లుంగీ కట్టుకుని ఉన్న ఓ యువకుడు హై-ఫై యాపిల్ స్టోర్‌లోకి ప్రవేశించాడు. యువకుడి తీరు చూస్తుంటే అతడు ఓ బిచ్చగాడు అని అంటున్నారు నెటిజన్లు. కానీ, అతడు భుజంపై ఓ బట్ట సంచిని వేసుకుని యాపిల్ షోరూమ్‌లోకి ప్రవేశించాడు. బిచ్చగాడు స్టోర్‌లోకి వెళ్లడంతో స్టోర్‌లోని సిబ్బంది, అక్కడి ప్రజలు యాపిల్ షోరూమ్‌లోకి ఎందుకు వస్తున్నాడో అనుకుని షాక్‌తో చూడటం మొదలుపెట్టారు. కానీ,





అతడు కొత్తగా లాంచ్ చేసిన ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఫోన్ కొనేందుకు షాప్‌కి వచ్చానని చెప్పడంతో తొలుత అక్కడున్న వారంతా తమాషాగా భావించి లైట్ తీసుకున్నారు. అయితే బ్యాగులోంచి చిల్లర మొత్తం స్టోర్‌లోని ఫ్లోర్ మీద కుమ్మరించాడు. ఇదే డబ్బుతో తాను ఫోన్ కొనుక్కోవడానికి వచ్చానని చెప్పడంతో అక్కడున్న జనం ఒక్కసారిగా అవాక్కయ్యారు. యాపిల్ స్టోర్ ఫ్లోర్‌లో తను తెచ్చిన బ్యాగుల్లో చిల్లర నాణేలన్నింటినీ పోసి, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఫోన్ ఇవ్వాలని దుకాణ యజమానిని అడిగాడు. దీంతో ఆ యాపిల్ స్టోర్‌లోని సిబ్బంది అంతా ఆ చిల్లర నాణేలను లెక్కించడం ప్రారంభించారు. కొన్ని గంటలు పాటు ఆ డబ్బును లెక్కించిన అనంతరం రూ. 1.59 లక్షలు విలువ చేసే ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్‌ను ఆ బిచ్చగాడికి విక్రయించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు షాక్‌కు గురై రకరకాలుగా స్పందించడం మొదలుపెట్టారు. ఈ డబ్బుతో బతుకుతెరువుని ఏర్పాటు చేసుకోలేని మూరుడంటూ కొందరు తమ అభిప్రాయాన్ని భిన్నంగా వ్యక్తం చేస్తున్నారు.

# చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్‌పై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం! ఇండియా కూటమి మద్దతు!



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 9:** రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కాంగ్రెస్ రెడీ అయింది. సభలో ప్రతిపక్షంపై చిన్న చూపు చూస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకుంది. అయితే ఈ తీర్మానానికి ఇండియా కూటమి మద్దతు ఇస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. అయితే ఉభయ సభలు ప్రారంభం అయిన దగ్గర నుంచి అదానీ లంచం వ్యవహారం సభలను కుదిపేస్తున్నాయి. దీంతో రోజు వాయిదాల పర్వం కొనసాగుతోంది. తాజాగా జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు ఉన్నాయంటూ అధికార పక్షం విమర్శలు గుప్పిస్తోంది. ఈ అంశం సభల్లో రగడ సృష్టిస్తోంది. అయితే సభలో చైర్మన్ ధన్‌కర్ అధికార పక్షానికి వత్తాసు పలుకుతున్నారని.. ప్రతిపక్షం పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఇండియా కూటమి ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు చర్చలు జరుపుతున్నారు. ఇండియా కూటమి ఎంపీలంతా ఈ విషయంలో ఒక్కటవుతున్నట్లుగా తెలుస్తోంది.

# మోడీ- అదానీలను ఇంటర్వ్యూ చేసిన రాహుల్!.. వీడియో వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 9:** అదానీ కేసుపై లోక్‌సభలో విపక్ష ఎంపీలు సోమవారం పార్లమెంట్ కాంప్లెక్స్‌లో నిరసన తెలిపారు. ఈ నిరసనలో కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. నిరసన సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాణికం ఠాగూర్, సప్తగిరి శంకర్ ఉలక ప్రధాని మోడీ, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మాస్కులు ధరించారు. వీరిద్దరినీ ఫొటోలు తీస్తూ.. హడావిడి చేస్తున్న వీడియోను రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. మోడీ, అదానీని ఉద్దేశించి.."వీరిది ప్రత్యేకమైన, పాత సంబంధం!" అని క్యాప్షన్‌లో పేర్కొన్నారు.రాహుల్ గాంధీ వారిద్దరినీ ఇంటర్వ్యూ చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. వారిద్దరినీ ఫొటో తీస్తూ 'మీ ఇద్దరి మధ్య ఉన్న బంధమేంటో చెప్పాలని' లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ముఖానికి మాస్క్ ధరించిన ఎంపీలు దీనికి సమాధాన మిచ్చారు. ఏం చేసినా తామిద్దరం కలిసే చేస్తామని.. తమది ఏళ్లనాటి బంధం అని చెప్పారు. ఈ వీడియో ద్వారా మోడీ, అదానీ ఒక్కటే అని నిరూపించే ప్రయత్నిం కాంగ్రెస్ చేసింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీన్ని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అధికారిక సోషల్ మీడియా అకౌంట్లలో పోస్ట్ చేశారు.



# రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ఏపీ నుంచి ఆర్.కృష్ణయ్యకు అవకాశం





**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 9:** ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడు రాష్ట్రాలకు సంబంధించి అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్, హర్యాణా, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించి అభ్యర్థులను కమలం పార్టీ సోమవారం ప్రకటించింది. ఏపీ నుంచి ఆర్. కృష్ణయ్య కు అవకాశం కల్పించింది. గతంలో వైసీపీ నుంచి ఆయన రాజ్యసభకు ఎన్నికై ఇటీవలే రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బీజేపీ తరఫున పెద్దల సభకు ఆయనకు అవకాశం వచ్చింది. ఇక హర్యాణా నుంచి రేఖా శర్మ, ఒడిశానుంచి సుజీత్ కుమార్‌ను అభ్యర్థులుగా ప్రకటించింది.దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు రాజ్యసభ స్థానాలకు డిసెంబర్ 20న ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానాలు, ఒడిశా, పశ్చిమబెంగాల్, హర్యానాలో ఒక్కో స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది.

ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. నామినేషన్ల స్వీకరణకు రేపు (డిసెంబర్ 10) చివరి గడువు. ఇక 11వ తేదీ స్క్రూటినీ, 13 వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. డిసెంబర్ 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి తుది ఫలితాలను ప్రకటిస్తారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL


https://epaper.eyyaltynews.com/

'చూసి మురవాలె'

మంగళవారం 10 -12-2024



## తల నుంచి కాలి వరకూ అంతా గోల్డే...శోభిత బ్రైడల్ లుక్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 9:** అక్కినేని నాగచైతన్య – శోభిత ధూళిపాళ్ల వివాహం గత వారం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెట్‌లో ఈ జంట వివాహ బంధంతో ఒక్కటైంది. గ్రాండ్ వెడ్డింగ్‌కు సంబంధించిన ఫొటోలు సైతం ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇక పెళ్లి వేడుకలో శోభిత ధరించిన నగలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుకల్లో భాగంగా శోభిత ధరించినవన్నీ నిజమైన బంగారు ఆభరణాలే అట. ల నుంచి కాలి వరకూ ఆమె వేసుకున్న ప్రతి నగా స్వచ్ఛమైన బంగారమే అని తెలిసింది. తలకు కట్టుకున్న సంప్రదాయ బాసింగం నుంచి వడ్డాణం, ముక్కెర, చేతి వంకీలు, గాజులు, మీనాకారి ఝుంకాలు, ఉంగరాల దాకా.. ఇలా ప్రతి ఒక్కటీ రూబీ, బంగారం, డైమండ్స్‌తో ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్నట్లు తెలిసింది. పెళ్లిలో శోభిత ధరించి ఆభరణాలు.. దర్శకుడు మణిరత్నం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'పొన్నియిన్ సెల్వన్:చిత్రంలోని ఐశ్వర్య రాయ్, త్రిష ధరించిన నగలను గుర్తు చేస్తాయి. జీవితాంతం గుర్తుండిపోయేలా తన పెళ్లి ఆభరణాలను ప్రత్యేకంగా తయారు చేయించుకున్నట్లు తెలిసింది. ఇక తన జడను సౌత్ ఇండియన్ బ్రైడల్ ఆభరణాలతో అలంకరించుకుంది. తన బ్రైడల్ లుక్‌కు సంబంధించిన ఫొటోలను శోభిత సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ప్రస్తుతం ఆ ఫొటోలు నెట్టింట ఆకట్టుకుంటున్నాయి. వాటిపై మీరూ ఓ లుక్కేయండి.



## హాట్ ఫోజులతో.. సెగలు పుట్టిస్తున్న నిఖిత శర్మ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 9:** ఆమె మల్టీ టాలెంటెడ్ గర్ల్.. పేరు నిఖిత శర్మ. మోటివేషనల్ స్పీకర్‌గా మంచి పేరున్నా ఈ బ్యూటీ యంగ్ వుమన్ అచీవర్స్ అవార్డులు కూడా గెలుచుకుంది. ఈ మధ్యే మాల్దీవులకు వెళ్లిన ఈమె అక్కడి పక్స్ ను ఇస్టాగ్రామ్‌లో పోస్ట్ చేసి పోరగాళ్లలో హీట్ పెంచేసింది.

## రష్మిక మందన్న 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ రిలీజ్.. విజయ్ దేవరకొండ వాయిస్ తో..?..




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 9:** రష్మిక మందన్న తాజాగా పుష్ప 2 సక్సెస్ తో ఫుల్ హ్యాపీగా ఉంది. వరుస హిట్ సినిమాలతో దూసుకుపోతున్న రష్మిక త్వరలో 'ది గర్ల్ ఫ్రెండ్' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో రాబోతుంది. గీత ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై అల్లు అరవింద్, మారుతి నిర్మాణంలో రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుంది. కన్నడ హీరో దీక్షిత్ శెట్టి ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నాడు.గతంలో రష్మిక పోస్టర్స్, గ్లింప్స్ రిలీజ్ చేయగా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా నుంచి తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో టీజర్ రిలీజ్ చేశారు. మీరు కూడా ది గర్ల్ ఫ్రెండ్ టీజర్ చూసేయండి..ఈ టీజర్ కి విజయ్ దేవరకొండ వాయిస్ ఇచ్చాడు. ఓ ప్రేమ కవితతో ఈ టీజర్ సాగింది. రష్మిక మందన్న ఓ కాలేజీలో జాయిన్ అవ్వడం, కాలేజీ హాస్టల్ లో జాయిన్ అవ్వడం, ఒక అబ్బాయితో ప్రేమలో పడటం, ఆ ప్రేమలో బాధలు ఉండటం.. టీజర్లో చూపించారు. ఈ టీజర్ చూస్తుంటే ఒక అమ్మాయి కోణంలో సాగే లవ్ స్టోరీ సినిమా అని తెలుస్తుంది.

## బాబోయ్.. ఊహించిన దానికంటే ఎక్కువ.. పుష్ప 2 నాలుగు రోజుల కలెక్షన్స్ ఎంతంటే..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 9:** అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా అదరగొడుతుంది. హిట్ టాక్ తో థియేటర్స్ లో దూసుకుపోతుంది. సౌత్, నార్త్, ఓవర్సీస్ అని తేడా లేకుండా అన్ని చోట్లా కాసుల వర్షం కురిపిస్తుంది పుష్ప 2 సినిమా. తాజాగా నాలుగు రోజుల అధికారిక కలెక్షన్స్ అనౌన్స్ చేసారు. పుష్ప 2 మొదటి రోజు పుష్ప ప్రపంచవ్యాప్తంగా 294 కోట్లు గ్రాస్ వసూలు చేసి మొదటి రోజు అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన ఇండియన్ సినిమాగా నిలిచింది. రెండు రోజుల్లో 449 కోట్ల గ్రాస్, మూడు రోజుల్లో ఏకంగా 621 కోట్ల గ్రాస్ వసూలు చేసింది పుష్ప 2 సినిమా. ఇక నిన్న ఆదివారం కావడం, నార్త్ లో పుష్ప 2కి ఆదరణ పెరగడంతో కలెక్షన్స్ భారీగా వచ్చాయి. నిన్న ఒక్కరోజే 200 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది పుష్ప 2 సినిమా. పుష్ప 2 సినిమా ప్రపంచవ్యాప్తంగా నాలుగు రోజుల్లో ఏకంగా 829 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. ఈ విషయాన్ని మూవీ యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఊహించిన దానికంటే పుష్ప 2కి కలెక్షన్స్ వస్తున్నాయి. మూడు రోజులకు 620 కోట్లు ప్రకటించడంతో నాలుగు రోజులకు ఆదివారం ఉండటంతో 800 కోట్ల వరకు వస్తాయనుకున్నారు. కానీ ఇంకా ఎక్కువే వచ్చాయి. నార్త్ లో రోజు రోజుకి థియేటర్స్, షోలు పెరుగుతుండటంతో పుష్ప 2 కి బాగా కలిసి వస్తుంది. ఇదే జోరు కొనసాగితే వారం లోపే 1000 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి అత్యంత వేగంగా 1000 కోట్లు కలెక్ట్ చేసిన ఇండియన్ సినిమాగా పుష్ప 2 నిలుస్తుందని అంచనా వేస్తున్నారు.




## బ్లాక్ డ్రెస్‌లో మత్తెక్కిస్తున్న మౌనీ రాయ్, లేటెస్ట్ పిక్స్ వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 9:** బాలీవుడ్ బ్యూటీ మౌనీ రాయ్ తన అందాలతో సోషల్ మీడియాను హీటెక్కిస్తోంది. కొత్త కొత్త ఫొటో షూట్స్‌తో కుర్రాళ్ల మతులు పోగొడుతోంది. తాజాగా అందాల అరబోసిన పిక్స్ షేర్ చేసింది. మరి మీరు ఓ లుక్కేయండి.





## 49 ఏళ్ళ వయసులో ఇంత హాట్ గా.. ఇంత ఫిట్ గా.. శిల్పా శెట్టి జిమ్ ఫోటోలు?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 9:** బాలీవుడ్ భామ శిల్పాశెట్టి తన యోగాతో ఇప్పటికి 49 ఏళ్ళకి కూడా ఫిట్ గా ఉంటూ హాట్ గా కనిపిస్తుంది. తాజాగా జిమ్ లో తన అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 9:** బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ. మోడలింగ్ నుంచి ఇండ్రస్టీలో అడుగుపెట్టిన ఈ అమ్మడు తన అందాలలో యువతకు గాలం వేస్తోంది. రోజురోజుకు ఫాలోయింగ్ పెంచుకుంటోంది. తరచూ మోడ్రన్ లూక్ లో కనిపిస్తూ అభిమానుల మతి పోగొడుతోంది. తాజాగా ఈ అమ్మడు తన హాట్ ఫోటోషూట్స్ ను తన ఇన్స్ స్టా వేదికగా వైరల్ గా మారింది.

## మెరిసే డ్రెస్‌లో అందాల బోత.. పోరగాళ్లకు చెమటలు పట్టిస్తున్న కంగువ బ్యూటీ..

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.

**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com